క్లుప్తంగా

వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



ఫుట్‌బాల్ శిక్షణ ప్రారంభిస్తున్న జీఎం

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శనివారం ఏరియా జీఎం మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. మందమర్రి డివిజన్‌లో బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాల్లో యువకులకు ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్‌లలో ప్రత్యేక శిక్షకులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో మెలుకువలు నేర్చుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పీవో ఆసిఫ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చిన్నయ్య, గ్రౌండ్ ఇన్‌చార్జి తిరుపతి యూనియన్ల ప్రతినిధులు ఉన్నారు.

శాంతిఖని గనిని సందర్శించిన జీఎం

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని శాంతిఖని గనిని శనివారం మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి సందర్శించారు. గని అధికారులతో ముందస్తుగా ప్రత్యేకంగా సమావేశమైన జీఎం గని భూగర్భ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో కలిసి గనిలో దిగి పని స్థలాలను పర్యవేక్షించారు. జీఎం వెంట ఏరియా ఇంజినీర్ నాగరాజు, పీఓ విజయ్‌ప్రసాద్, గ్రూప్ ఇంజినీర్ బసవ రాజు, గని మేనేజర్ సంజయ్‌కుమార సిన్హా, ఎస్‌ఓ రాజు, బీఎం ఇన్‌చార్జి ముస్తాఫా, ప్రాజెక్టు మేనేజర్ మిశ్రా తదితరులు ఉన్నారు.

డీఈఓకు సన్మానం

మంచిర్యాలఅర్బన్: నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన యాదయ్యను ఐఈఆర్పీల ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, చౌదరి, పద్మజా, ఐఈఆర్పీలు కె.వెంకటేశ్వరావు, శ్రీకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ



తాండూర్: ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ నిర్వాహకులను శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరీష్‌రావు అభినందించారు. హైదరాబాద్‌లో తలసేమియా వ్యాధి అవగాహన కరపత్రాలను మంత్రి చేతుల మీదుగా యువ భారత్‌శక్తి ఫౌండేషన్ నిర్వాహకులు ఆవిష్కరించారు.

కుటుంబ సంక్షేమ నిధిలో సభ్యులుగా చేరాలి

మంచిర్యాలఅర్బన్: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కుటుంబ సంక్షేమ నిధిలో సభ్యులుగా చేరాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోళ్లరామన్న కోరారు. బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం కుటుంబ సంక్షేమ నిధికి సంబంధించిన కరపత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజావేణు, ఉపాధ్యక్షులు లావణ్య, చక్రపాణి, కార్యదర్శులు నర్సయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాట	రూ.15
పచ్చిమిర్చి	60
చిక్కుడు కాయ	100
బీరకాయ	80
వంకాయ	40
కాకరకాయ	70
బెండకాయ	50
అలసంద	50
దొండకాయ	70
సోరకాయ	30
ఆకుగోబి	50
పూగోబి	60
క్యారెట్	60
క్యాప్సికం	90
పాలకూర	40
తోటకూర	40
ములక్కాయ	80

- మంచిర్యాలఅగ్రికల్చర్



అతివలు ఆదర్శం..!



మజ్జిగ పంపిణీ చేస్తున్న మమత సభ్యులు

సండే స్పెషల్

- ట్రస్ట్‌లుగా ఏర్పడి స్వచ్ఛంద సేవ
- చలివేంద్రాలు, మజ్జిగ, జ్యూస్ పంపిణీ
- సొంత ఖర్చులతో నిర్వహణ
- ఏటా వేసవిలో నెలన్నరపాటు సేవా కార్యక్రమాలు

మంచిర్యాలటౌన్: పట్టణంలో పలువురు మహిళలు ప్రజలకు సేవ చేసేందుకు ఒక ట్రస్టుగా ఏర్పడి, వారి సొంత ఖర్చుతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలకు ఉపయోగకరంగా ఉండే సేవలను ఏడాది మొత్తం అందిస్తుండగా, వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు, మజ్జిగ, జ్యూస్, అంబలి వంటివి ప్రజలకు అందించే కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయా మహిళా సంస్థల్లో ఉండేవారు ఎక్కువగా గృహిణులు, వ్యాపారస్తులు కలిసి వారి ఇంటి పనులతో పాటు, సేవా కార్యక్రమాలకు సమయాన్ని కేటాయిస్తున్నారు.

ఏటా చలివేంద్రం ఏర్పాటు..

మంచిర్యాల మహిళా తరంగిణి(మమత) పేరిట పదేళ్ల క్రితం కొందరు మహిళలు కలిసి ఏర్పాటు చేశారు. మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏటా జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. నెలన్నర రోజుల పాటు చలివేంద్రం ద్వారా చల్లని తాగునీరు అందిస్తూ, మధ్యాహ్నం సమయంలో మజ్జిగ పంపిణీ చేపడుతున్నారు. వేసవి తాపం తీర్చేందుకు మహిళలు కలిసి వారి వంతుగా కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

వేసవిలో జ్యూస్ పంపిణీ చేస్తూ..

జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఫౌండర్ సరిత ఓజా, ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ ఉషాసంక్లా, మరికొందరు మహిళలతో కలిసి 2016లో ట్రస్టును ఏర్పాటు చేశారు. ఈ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టి చేస్తున్నారు. మహిళలు సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం, వారి సొంత డబ్బులతో ప్రజలకు ఏదో ఒక సేవను అందించడంలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో 2016 నుంచి ప్రతి వేసవికాలంలో మ్యాంగో జ్యూస్ పంపిణీ చేస్తూ ప్రజల వేసవి తాపాన్ని తీరుస్తున్నారు. చలివేంద్రాలను, మజ్జిగ పంపిణీ, అంబలి పంపిణీ కేంద్రాలు జిల్లా కేంద్రంలో ఒకే చోట నిర్వహిస్తుండగా, సామాజిక్ ట్రస్టు సభ్యులు మాత్రం ఒకే చోట జ్యూస్ పంపిణీని చేపట్టకుండా, ఎక్కడైతే ప్రజలకు జ్యూస్ అవసరం ఉంటుందో అక్కడికే వెళ్లి అందిస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ ఏరియా ప్రాంతాల్లోని వారికి మ్యాంగో జ్యూస్‌ను అందిస్తూ, వేసవితాపాన్ని తీరుస్తున్నారు.



జ్యూస్‌ను పంపిణీ చేస్తున్న సామాజిక్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు

ఏటా జ్యూస్ ఇస్తాం



ఏటా వేసవి కాలంలో ప్రజలకు జ్యూస్‌ను అందించే కార్యక్రమం చేపడుతున్నాం. ఒకేచోట ఈ పంపిణీని చేయకుండా, ప్రజలు ఎక్కడ ఉంటే, అక్కడికే వెళ్లి వారికి జ్యూస్ అందిస్తున్నాం. మధ్యాహ్నం సమయంలో ప్రజల వేసవి తాపాన్ని తీర్చేందుకు మా వంతు సాయం అందిస్తున్నాం.

– సరిత ఓజా, సామాజిక్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ఫౌండర్

ఏటా చలివేంద్రం ఏర్పాటు



ఏటా బెల్లంపల్లి చౌరస్తాలో చలివేంద్రం నెలన్నర రోజుల పాటు ఏర్పాటు చేస్తున్నాం. ప్రధాన చౌరస్తా కావడంతో, వివిధ ప్రాంతాల నుంచి ఎంతో మంది మంచిర్యాలకు వచ్చి వెళుతుంటారు. ఈ చౌరస్తాలో ప్రజలు ఎక్కువ మందికి మా చలివేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది.

– శ్రీదేవి గౌడ్, మమత అధ్యక్షురాలు

అటెన్షన్ ప్లీజ్..



జలమయమవుతున్న జాతీయ రహదారి

భీమారం: వర్షం వస్తే చాలు మండల కేంద్రంలోని పలుచోట్ల మంచిర్యాల-చెన్నూరు జాతీయ రహదారిపై నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు నిలువకుండా తగిన పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: అన్నయ్య, నేషనల్‌హైవేస్ డీఈ **ఫోన్ నెంబర్:** 73826 25560

చేనేత, హస్తకళా మేళా ప్రారంభం



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో కళాభారతి చేనేత, హస్తకళా మేళాను శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్రాలైన పోచంపల్లి బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్స్, శారీస్, కళంకారి, మంగళగిరి చేనేతలు, వరంగల్ టవల్స్, లుంగీలు, హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరలు, జైపూర్ బెడ్ షీట్స్, టాప్స్, స్కర్ట్సు, తమిళనాడు చెట్టినాడు చీరలు, హైదరాబాద్ బంజార ఉత్పత్తులు, గుజరాత్ టాప్స్, స్కర్ట్సుల ప్రదర్శనను తిలకించారు. కళాభారతి అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శనిగరం కిశోర్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ వరకు చేనేత హస్తకళా మేళా నిర్వహిస్తామని, చేనేత వస్త్ర పరిశ్రమను ఆదరించాలని కోరారు.

క్రీడాపోటీల నిర్వహణపై సమావేశం



దండేపల్లి: సమావేశంలో పాల్గొన్న అధికారులు



కోటపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో

దండేపల్లి/కోటపల్లి/తాండూర్/బెల్లంపల్లిరూరల్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎంసీ 2023కు గాను మండల స్థాయిలో నిర్వహించే క్రీడాపోటీల నిర్వహణపై దండేపల్లి, తాండూర్, బెల్లంపల్లి, కోటపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. 10, 11 తేదీల్లో గ్రామపంచాయతీల్లో పోటీలు జరుగుతాయని, ఈ నెల 15నుంచి 17వరకు మండల స్థాయిలో నిర్వహించే పోటీలు ఉంటాయని తెలిపారు. పాల్గొనేవారు, ఈ నెల 12లోగా తమ వివరాలను అందించాలన్నారు. 15 నుంచి 36 ఏళ్ల గల యువతీ యువకులు అర్హులని, కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు, జిల్లా స్థాయికి, అక్కడ ప్రతిభచాటితే రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడా కారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వేమనపల్లి: మండల కేంద్రంతో పాటు మంగెనపల్లిలో సర్పంచ్ మధుకర్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ మచ్చ మధుకర్, ఆపరేటర్ ప్రసాద్, కేంద్రం ఇన్‌చార్జిలు రవికుమార్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ అన్నారు. సెర్ప్ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శనివారం గుండ్లసోమారం, చిత్తాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ సింగతి శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, వైస్ చైర్మన్ కొయ్యల శ్రీనివాస్‌గౌడ్, రైతు సమితి అధ్యక్షుడు అవోక్‌గౌడ్, నాయకులు సాగర్‌గౌడ్, ఇందూరి రమేష్, రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, ఏపీఎం విజయలక్ష్మీ, సీసీ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ సందర్శన



భీమారం: మండలంలోని ఆరెపల్లిలో హరితహారం పథకం కింద చేపట్టిన మొక్కల నర్సరీని శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ సందర్శించారు. వేసవి ఎండల నుంచి మొక్కలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఇందులో ఎంపీవో సతీష్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

కేటీఆర్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి: ఈ నెల 8న బెల్లంపల్లిలో నిర్వహించనున్న రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కె.తారక రామారావు బహిరంగ సభ పోస్టర్లను శనివారం ఏఎంసీ ఏరియాలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బెల్లంపల్లిలో ఇళ్ల పట్టాల పంపిణీ, ఫుడ్ ప్రాసెసింగ్‌జోన్‌కు భూమిపూజ చేయడానికి మంత్రి కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఏఎంసీ క్రీడా మైదానంలో జరిగే బహిరంగసభలో మంత్రి పాల్గొని మాట్లాడతారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌లు ప్రమీల గౌడ్, రాయమల్లు, బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మణ్, గణేష్ గౌడ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి: మండలంలోని మామిడిగూడెంకు చెందిన నిరుపేద యువతీ భవాని పెళ్లి ఖర్చులకు ఎమ్మెల్యే దివాకర్‌రావు రూ.5వేలు ఆర్థిక సాయం శనివారం అందించారు.

శ్మశానవాటికలో సోలార్ లైట్లు

భీమారం: మండలంలోని ఆరెపల్లి గ్రామంలోని శ్మశానవాటిక వద్ద ప్రభుత్వం సోలార్ లైట్లు ఏర్పాటు చేయగా శనివారం ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సతీష్‌రెడ్డి ప్రారంభించారు.

ఛత్రపతి సాహు మహరాజ్ వర్ధంతి

పాతమంచిర్యాల: ఛత్రపతి సాహు మహరాజ్ వర్ధంతిని జిల్లా కేంద్రంలో తెలంగాణ బీసీ జాగృతి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా అన్నమాచార్య జయంతి

చెన్నూర్: పట్టణంలోని విశ్వకర్మ భవనంలో శనివారం అన్నమాచార్య జయంతి వేడుకలను వికాస తరంగిణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కట్ల శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు టార్పాలిన్లు పంపిణీ

లక్సెట్టిపేట: మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల గ్రామ రైతులకు మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ మహేందర్, కోశాధికారి రవీందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

చెన్నూర్: పట్టణంలోని సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో శనివారం 20మంది గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకుడు సత్తయ్య, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు

దండేపల్లి: సత్యసాయిబాబా తల్లి ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలను దండేపల్లిలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద స్థానికులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు.

'మా పల్లెకు బస్సు నడపండి'

వేమనపల్లి: చెన్నూర్ -వేమనపల్లి మీదుగా బెల్లంపల్లికి ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు నడపాలని మండల సర్పంచ్‌లు శనివారం మంచిర్యాల అసిస్టెంట్ డిపో మేనేజర్ దేవపాలకు వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ రూట్‌లో ఆర్టీసీ సేవలు కొనసాగాయని తెలిపారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె

జన్నారం: తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలని కోరుతూ గ్రామ పంచాయతీ కారోబర్లు, సిబ్బంది సమ్మె చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం సమ్మెలో కూర్చున్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు రాయమల్లు, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు సుధాకర్, సభ్యులు చారి, రవి, మల్లేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమణ

లక్సెట్టిపేట: మండలంలోని మల్టీ పర్పస్ కార్మికుల సమ్మె శనవారం విరమించినట్లు స్థానిక ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు వేతనాల పెంపునకు వారి డిమాండ్లను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

'అన్ని రంగాల్లో ముందుండాలి'

లక్సెట్టిపేట: విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని తహసీల్దార్ జ్యోత్స్న అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపు స్పార్కిల్స్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ప్రిన్సిపాల్ లలితాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మంచిర్యాల ఐబీలో శాంతియుత సమ్మెలో జేపీఎస్, ఓపీఎస్‌లు



కాసిపేట: సమ్మెలో కూర్చున్న జేపీఎస్‌లు



కోటపల్లి: అరచేతిలో హారతితో నిరసన

కొనసాగుతున్న జేపీఎస్‌ల దీక్ష

మంచిర్యాలరూరల్(హాజీపూర్)/చెన్నూర్‌రూరల్/జన్నారం/భీమిని/కాసిపేట/కోటపల్లి: తమను రెగ్యూలర్ చేస్తూ జేపీఎస్, ఓపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన శాంతియుత నిరవధిక దీక్ష కొనసాగుతుంది. అమరులైన పంచాయతీ కార్యదర్శులకు మౌనం పాటించి నివాళులర్పించారు. మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ప్ల కార్డులతో, మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామన్న, కార్యదర్శి రాజవేణు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, వేమనపల్లి రైతుబంధు సమితి అధ్యక్షుడు భీమయ్య, మండల సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మద్దతు తెలిపారు. జన్నారంలో ఎంపీడీవో కార్యాలయం చుట్టూ పరిశుభ్రం చేసి నిరసన తెలిపారు. మాజీ ఐఏఎస్ అధికారి శర్మన్‌నాయక్ సమ్మెలో పాల్గొని కార్యదర్శులకు మద్దతు తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం



చెన్నూర్‌రూరల్: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 2008-09 సంవత్సరంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న పదో తరగతి విద్యార్థులు శనివారం కలుసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పాతజ్ఞాపకాలు నెమరేసుకున్నారు. ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సంబురంగా గడిపారు. చదువుచెప్పిన గురువులకు సన్మానం చేశారు.